పక్కా ఇళ్లు ఇచ్చే దిశగా..

మార్కెట్ పరిసర పేదలకు గృహాలు

- మోడల్ మార్కెట్‌తో పాటే రోడ్ల విస్తరణ
- ఫలితంగా తాత్కాలిక నివాసాల తొలగింపునకు నిర్ణయం
- అక్కడి పేదలకు ప్రత్యామ్నాయంగా స్థలాలు, ఇళ్లు

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం వ్యవసాయ మార్కెట్ పరిసర ప్రాంతాల్లో ఉన్న రహదార్ల వెంట ఉన్న పేదలకు పక్కా గృహాలు ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రూ. 155 కోట్లతో ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌ను మోడల్ మార్కెట్‌గా తీర్చిదిద్దుతున్న వేళ, పంట ఉత్పత్తుల రవాణాకు అనుగుణంగా మార్కెట్‌కు రవాణా మార్గాలను విస్తరించే అంశాన్ని ప్రభుత్వం గుర్తించింది. మోడల్ మార్కెట్ పనులు వేగవంతం కావటం, పంట సీజన్ నాటికి మోడల్ మార్కెట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా చర్యలు కొనసాగుతున్న క్రమంలో ఈ మార్కెట్‌కు అవసరమైన రోడ్లను కూడా అందుబాటులో తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే మార్కెట్‌తో పాటు నగరంలోని వివిధ పనులపై ఆధారపడి జీవిస్తున్న కొందరు మార్కెట్ పరిసర ప్రాంతాల్లో రహదార్ల వెంట తాత్కాలిక గృహాలు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. మార్కెట్ ప్రధాన యార్డు ఎదురుగా, ఏడీ మార్కెటింగ్ కార్యాలయం రహదారిలో, మైసమ్మ గుడి ప్రాంతంలో, పత్తి యార్డు పరిసర ప్రాంతాల్లో పేదలు తాత్కాలిక గృహాలను ఏర్పాటు చేసుకున్నారు.



ఖమ్మం వ్యవసాయ మార్కెట్ రహదారుల వెంట పేదల నివాసాలు



332 కుటుంబాల గుర్తింపు..

ఖమ్మం వ్యవసాయ మార్కెట్ అధునాతన నిర్మాణాల్లో భాగంగా రోడ్లను అభివృద్ధి చేయనున్న క్రమంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ రోడ్ల వెంట 332 కుటుంబాలు ఉంటున్నట్లు గుర్తించారు. ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారి నర్సింహారావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు ఖమ్మం మార్కెట్ పరిసర ప్రాంతాల్లోని రహదార్ల వెంట ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న వారిని గుర్తించారు. ఈ ప్రక్రియలో 332 కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సి ఉందని ప్రభుత్వానికి నివేదించారు. మోడల్ మార్కెట్‌కు అనుగుణంగా రహదార్ల నిర్మాణం జరగాలంటే ముందుగా తాత్కాలిక నివాసాలతో ఉన్న వారికి ప్రత్యామ్నాయంగా గృహాలకు అనుమతులు, ప్లాట్లు అందించాల్సి ఉంది. ఈ అంశాన్ని అధికారులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వివరించారు. ఇటీవల మార్కెట్‌లో మోడల్ నిర్మాణాలను సందర్శించిన మంత్రి రహదార్ల విస్తరణ, ఆ ప్రాంతంలోని ప్రజలకు ప్లాట్లు, ఇళ్ల మంజూరుకు ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంలో రెవెన్యూ శాఖతో పాటు మున్సిపల్ అధికారులు కూడా చొరవ చూపాలని సూచించారు. ఈ మేరకు ఖమ్మం శివారులోని ప్రాంతాల్లో ఈ పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించే అంశాన్ని రెవెన్యూ శాఖ పరిశీలిస్తుంది.

నాణ్యతా ప్రమాణాలతో పనులు..

- కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య

ఖమ్మంమయూరిసెంటర్: నాణ్యతా ప్రమాణాలతోనే పనులు పూర్తి చేయాలని కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య అన్నారు. నగరంలోని ట్రంకురోడ్డులో నిర్మిస్తున్న యూపీహెచ్‌సీ భవన నిర్మాణ పనుల్లో పురోగతిని గురువారం పరిశీలించారు. భవన నిర్మాణ ప్రాంతంలో ఉన్న వ్యర్థాలను తక్షణమే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మొక్కలను నాటి, ఆవరణ ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేలా పనులు చేపట్టాలన్నారు.



ఖమ్మంమయూరిసెంటర్: పనులు పరిశీలిస్తున్న కమిషనర్ అగస్త్య

కార్పొరేట్ స్థాయిలో అంగన్‌వాడీ కేంద్రాలు..

ఖమ్మంఅర్బన్: నగరంలోని అంగన్‌వాడీ కేంద్రాలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేసి చిన్నారులకు మరింత అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ అభిషేక్ అగస్త్య అన్నారు. గురువారం నగరంలోని 6వ డివిజన్ రస్తోగినగర్‌లోని మోడల్ అంగన్‌వాడీ కేంద్రం అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా టీచర్లతో సమావేశమై విద్యా విధానం, పాఠ్యాంశాల బోధన, పిల్లలకు సమయానికి పోషకాహారం అందుతున్న విధానంపై సమీక్షించారు. అంగన్‌వాడీల్లో మరింత మెరుగైన వాతావరణాన్ని అందించేందుకు అవసరమైన సదుపాయాలపై టీచర్ల అభిప్రాయాలను సేకరించారు.

‘నానో’ ఎరువులతో లాభదాయకం



అవగాహన కల్పిస్తున్న ఏడీఏ తదితరులు

ఖమ్మం అర్బన్: రైతులు నానో యూరియా, డీఏపీలను వాడటం ద్వారా ఎంతో లాభదాయకమని వ్యవసాయశాఖ ఏడీఏ కొంగర వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం నగరంలోని కొత్తగూడెంలో నానోయూరియా, డీఏపీ వాడకంపై క్షేత్ర స్థాయిలో ప్రదర్శన నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖ, ఐఎఫ్ఎఫ్‌సీఓ సంస్థ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... లీటర్ నీటికి 4 మిల్లీలీటర్ల నానో యూరియా లేదా నానో డీఏపీ ద్రావణం కలిపి పత్తి పంటపై పిచికారీ చేయడంతో రెండో దశ ఎరువుగా ఉపయోగించవచ్చన్నారు. ఇది పంటల ఉత్పాదకతను మెరుగుపరిచే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వీవీపాలెం పీఏసీఎస్ చైర్మన్ రావూరి సైదుబాబు, ఖమ్మం అర్బన్ ఏఓ కిషోర్ బాబు, ఏఈఓ దివ్య, ఆత్మ సభ్యులు మల్లేశ్వరరావు, వడ్డెపుడి మల్లేష్, సంక్రాంతి నాగేశ్వరరావు, పత్తిపాటి వీరయ్య, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, పగడాల మల్లేష్, ఎస్ఓ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

యూరియా అందుబాటులో ఉంచాలి

కూసుమంచి: రైతులకు అందుబాటులో యూరియా నిల్వలను ఉంచాలని కూసుమంచి ఏడీఏ సతీష్ సూచించారు. గురువారం జక్కేపల్లి, పెరికసింగారం గ్రామాల్లోని సహకార సంఘాలను ఏఓ వాణితో కలిసి తనిఖీ చేశారు. ఎరువుల స్టాక్ రిజిస్ట్రర్లను పరిశీలించారు. వరినాట్లు ఊపందుకున్నందున రైతుల అవసరాల నిమిత్తం ఉదయం 7 గంటల నుండే ఎరువులను పంపిణీ చేయాలన్నారు. ఎరువులు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



స్టాక్ పరిశీలిస్తున్న ఏడీఏ సతీష్

ఈ కార్యక్రమంలో ఏఈఓ నవీన్, సహకర సంఘాల సిబ్బంది పాల్గొన్నారు.

క్లుప్తంగా

ట్రోఫీ పోస్టర్లు ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖమ్మం స్పోర్ట్స్: రాజీవ్ గాంధీ మెమోరియల్ క్రికెట్ ట్రోఫీ, పోస్టర్లను నగరంలోని కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో గురువారం పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ట్రోఫీ విజయవంతానికి కృషి చేయాలని, ట్రోఫీ నిర్వహణకు ఎండి.మతిన్‌కు వారి వంతు సాయం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, ఫరీద్ ఖాద్రీ పాల్గొన్నారు.

కర్ణాటక గవర్నర్ నుంచి ఆహ్వానం



వేణుగోపాల్

ఖమ్మం మామిళ్లగూడెం: పర్యావరణ పరిరక్షణతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఎకోక్లబ్ ఎన్విరాన్‌మెంటల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఖమ్మం వాసి డాక్టర్ కడవెండి వేణుగోపాల్‌కు కర్ణాటక గవర్నర్ తావర్ చంద్ర గెహ్లోత్ నుంచి ఆహ్వానం అందింది. ఈనెల 7న బెంగళూరులోని రాజ్‌భవన్‌లో పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ రహిత సమాజం ఏర్పాటుకు చేపట్టాల్సిన చర్యలపై తాను ప్రతిపాదనలు సమర్పించనున్నారని వేణుగోపాల్ తెలిపారు.

లక్కీ డ్రా ద్వారా విద్యార్థుల ఎంపిక

భద్రాచలంటౌన్: ఖమ్మం జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యాన కొనసాగుతున్న బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ఐదో తరగతి ప్రవేశానికి విద్యార్థిని లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేశారు. భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో గురువారం డీడీ విజయలక్ష్మి పర్యవేక్షణలో డ్రా తీయగా కామేపల్లి మండలం పాత లింగాలకు చెందిన జగన్నాథం జ్ఞానేశ్వర్, వెయిటింగ్ లిస్టుకు ఖమ్మం రూరల్ మండలం పోలంపల్లికి చెందిన దుగ్గిరాల యశ్వంత్ ఎంపికయ్యాడు. ఏసీఎంఓ రమేష్, జేడీఎం హరికృష్ణ, ఉద్యోగులు పాషా, రాజేశ్వర్, ఆబిద్ పాల్గొన్నారు.

ఆలయంలో మహాశాంతి హోమం



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని శ్రీ స్తంభాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో 18వ వార్షిక పవిత్రోత్సవాల్లో భాగంగా గురువారం విశేష అర్చన అనంతరం అష్టోత్తర శతకలశస్నపన (108 కలశాలతో అభిషేకం) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ తరువాత మహాశాంతి హోమం, పవిత్ర శయనాధివాసం వంటి కార్యక్రమాలను పండితులు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్‌రావు పర్యవేక్షణలో అర్చకులు, పండితులు కార్యక్రమాన్ని నిర్వహించారు.

నేడు గిరి ప్రదక్షిణ..

శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జన్మనక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా శుక్రవారం ఖమ్మంలోని శ్రీ స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం (గుట్ట) చుట్టూ గిరిప్రదక్షిణ నిర్వహించనున్నారు. సాయంత్రం 5-30 గంటలకు ఉత్సవ మూర్తులను కొండ పైనుంచి ఊరేగింపుగా తీసుకొచ్చి గిరి ప్రదక్షిణ నిర్వహిస్తారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈఓ కె.జగన్మోహన్‌రావు కోరారు.

7న భారీ ప్రదర్శన

ఖమ్మం మామిళ్లగూడెం: పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయెల్ చేస్తున్న మారణహోమం వెంటనే ఆపాలని, పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా సేవ్ పాలస్తీనా నినాదంతో పాలస్తీనా సంఘీభావ కమిటీ, ఖమ్మం ఆధ్వర్యంలో ఈనెల 7న ఖమ్మంలో జరిగే భారీ ప్రదర్శనను జయప్రదం చేయలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఖమ్మం సుందరయ్య భవన్‌లో డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్, పీవైఎల్, బీఆర్ఎస్ యూత్, యూత్ కాంగ్రెస్ యువజన సంఘాల ఉమ్మడి సమావేశం నిర్వహించారు. డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్, ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దాసోజు శ్రావణ్, నాయకులు రవీందర్, బలుసు మురళి, గంగాధర్, రమేష్, రావులపాటి నాగరాజు, కార్తీక్, వరుణ్, సాయి, నరేష్, ప్రదీప్, సురేష్, లోకేష్, త్రినాథ్ పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	కింగ్‌డమ్
వినోద	మహా అవతార్ నర్సింహ
సాయిరాం	సర్ మేడమ్
ఆదిత్య	హరి హర వీరమల్లు
శ్రీనివాస	సయారా, కింగ్‌డమ్

- ఖమ్మంగాంధీచౌక్

సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టాలి



రికార్డులను పరిశీలిస్తున్న డాక్టర్ సైదులు

కామేపల్లి: సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా నియంత్రణ చర్యలు పకడ్బందీగా చేపట్టి అరికట్టాలని భద్రాచలం ట్రైబల్(ఐటీడీఏ) అడిషినల్ డీఎంహెచ్ఓ సైదులు అన్నారు. కామేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో మందుల నిల్వలను పరిశీలించారు. విధుల్లో వైద్యులు నిర్లక్ష్యం వహించకుండా వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. అనంతరం పీహెచ్‌సీలో సీహెచ్ఓ సుధారాణి ఉద్యోగ విరమణ వీడ్కోల్ సమావేశంలో పాల్గొన్ని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ చందన, శిరీష, హెచ్ఈఓ వెంకటేశ్వర్లు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్‌కార్డుల పంపిణీ



కార్డులు పంపిణీలో మేయర్, తదితరులు

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని 26వ డివిజన్‌ల లబ్ధిదారులకు మేయర్ పునుకొల్లు నీరజ గురువారం రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. రామయ్య, కనకరాజు, నారాయణ, బుజ్జి, శేషగిరిరావు, ఎస్‌కె.జానీ పాల్గొన్నారు.

46వ డివిజన్‌లో..

46వ డివిజన్ పరిధిలోని సారధినగర్‌లో కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందించారు. డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జ, బాణాల లక్ష్మణ్, రామకృష్ణ, దండా శివరాం, మైన పృథ్వీ పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణను విరమించుకోవాలి

పీఎస్ఆర్ రోడ్డు విస్తరించేందుకు అధికారులు మార్కింగ్ చేశారని, ఈ రోడ్డు విస్తరణను తాము అంగీకరించమని, వెంటనే ఆలోచన విరమించుకోవాలని కోరుతూ 35, 36 డివిజన్ల నివాసులు మేయర్ పునుకొల్లు నీరజకు వినతిపత్రం అందజేశారు. అధికారులు మార్కింగ్ చేసిన ప్రకారం తమ భవనాలు 90 నుంచి 95 శాతం కోల్పోతామని, మిగిలిన భవనంలో ఉండలేమన్నారు. ఇళ్లన్నీ పాతకాలం నాడు నిర్మించినవని, ఏ చిన్న గోడను కదలించినా ఇళ్లంతా కూలిపోతుందని, విస్తరణ పనులను నిలిపివేయాలని కోరారు.

భారంగా మారిన కూలీల బతుకు..

నేలకొండపల్లి: ప్రభుత్వాల విధానలతో వ్యవసాయ కూలీల బతుకు భారంగా మారిందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని బోదుల బండలో గురువారం సంఘం పాలేరు డివిజన్ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధి హమీ పథకాన్ని సంపూర్ణంగా అమలు చేయటంలో, సరైన వేతనాలు చెల్లించటంలో విఫలమవుతున్నారన్నారు. వందల ఎకరాల ఫామ్ హౌజ్‌లకు రైతుభరోసా అందిస్తున్నారని, కూలీలకు రూ.12 వేల ఆర్థికసాయం, మహిళలకు రూ.2,500 ఇవ్వటం లేదన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులుగా కెవీ.రెడ్డి, నంద్ర ప్రసాద్‌లతో పాటు 27 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, ఎర్ర శ్రీనివాసరావు, బషీరుద్దీన్, కట్టికోల వెంకన్న, నరసింహారావు, అంగిరేకుల నర్సయ్య, సంగయ్య, సరస్వతి, మందడపు మురళీ, భూక్యా కృష్ణ, కొరదల సీతారాములు, కొమ్ము శ్రీను, గోపి, అలకుంట సీతారాములు, పి.పెరమాళ్లు, ఉపేందర్, ఎల్లయ్య, గన్యా నాయక్, మధు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

సమస్యలు పరిష్కరించాలి



నిరసన వ్యక్తంచేస్తున్న నాయకులు

ఖమ్మంరూరల్: పాలేరు జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో సమస్యలు పరిష్కరించాలని పీడీఎస్‌యూ నాయకులు స్టాలిన్, శ్రీను డిమాండ్ చేశారు. ఈ మేరకు సమస్యలపై గురువారం కళాశాల ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కళాశాల మంజూరై మూడేళ్లవుతున్నా నేటి వరకు ఎలాంటి వసతులు కల్పించలేదని, ఫ్యాకల్టీని తాత్కాలిక పద్ధతిలోనే నియమించారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అలేఖ్య, స్పందన, కావ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలపై కలెక్టర్‌కు వినతి

ఖమ్మంఅర్బన్: నగరంలోని ధంసలాపురం రెవెన్యూ అల్లీపురం గ్రామంలో భూ, డొంకలు, దార్లు ఆక్రమణలపై రైతులు గురువారం కలెక్టర్‌కు సీపీఎం, జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. రెండేళ్లుగా గ్రామ శివారులో ఉన్న డొంకలు, వాగులపై కొంతమంది వ్యక్తులు అక్రమంగా కంచె వేసి, రైతులకు దార్లు లేకుండా ఆక్రమిస్తున్నారని, గ్రామంలోని పురాతన కాలంలో ఉన్న వాగు, ఎస్ఎస్‌పీ అధికారులు నిర్మించిన డ్రైయినేజీ మార్గాలను కూడా కబ్జాకు చేశారన్నారు. కనీసం మనుషులు వెళ్లేందుకు వీలు లేకుండా చేసారనారను. ఇప్పటికైనా స్పందించి ఆక్రమదారులపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొంతు రాంబాబు, మీరాసాహెబ్, ఎర్రబోయిన గోవింద్, ముద్రబోయిన మంగయ్య, తిరుపమ్మ, వెంకయ్య, రాములు తదితరులు ఉన్నారు.

డీఈఓకు సన్మానం



డీఈఓను సన్మానిస్తున్న ఉద్యోగులు

ఖమ్మం సహకారనగర్: డైట్ కళాశాల ప్రిన్సిపాల్‌గా, డీఈఓగా పని చేస్తూ పదవీవిరమణ పొందుతున్న సామినేని సత్యనారాయణను గురువారం డీఈఓ కార్యాలయం సిబ్బంది ఘనంగా సత్కరించారు. సిబ్బంది నరుకుళ్ల శ్రీనివాస్, శ్రీధర్, మాధవరావు, మద్దినేని పాపారావు, కెవి రామారావు తదితరులు పాల్గొన్నారు.

కామేపల్లి: సమాజంలో అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని ఎంఈఓ వెంకట్ అన్నారు. ఎంజేపల్లి హైస్కూల్ ఉపాధ్యాయుడు అల్లూరి వెంకటసీతారామలింగ కామేశ్వరరావు ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, ఉద్యోగ సంఘ నాయకులు ఆయన్ని ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

నేలకొండపల్లి: విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్టళ్లు, పాఠశాలలో నెలకొన్న సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు హరీష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.


అనాథాశ్రమ భవనానికి భూమిపూజ

కామేపల్లి: మండలంలోని లింగాలలో అక్షర నిర్మాణ్ సేవాసంస్థ ఆధ్వర్యాన శాంతారామం అనాథాశ్రమ భవన నిర్మాణానికి గురువారం భూమి పూజ చేశారు. తహసీల్దార్ సుధాకర్, నిర్వాహకుడు మంచాల నాగరాజు, డాక్టర్ శిరీష, వేములపల్లి వెంకటేశ్వరరావు, గన్నవరపు నాగేశ్వరరావు, కర్నాటి రమాదేవి, ప్రతాపనేని నరసింహారావు, విష్ణు, శాంతయ్య, లక్ష్మీనారాయణ, రమణయ్య పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఖమ్మంఅర్బన్: నగరంలోని 11 కేవీ డైరీ ఫీడర్‌లైన్‌లో మరమ్మతులు చేపట్టనున్న నేపథ్యంలో నేడు(శుక్రవారం) ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏడీ యాదగిరి, ఏఈ లక్ష్మణ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు పోలీస్‌కాలనీ, నేతాజీ నగర్, తదితర ప్రాంతాల పరిధిలో సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

సీఎం, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం



సంబురాల్లో మార్కెట్ చైర్మన్, నాయకులు

రఘునాథపాలెం: మంచుకొండ ఎత్తిపోతల పథకం ద్వారా మండలంలోని చెరువులకు నీరు చేరుతుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఖమ్మం మార్కెట్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు తెలిపారు. రఘునాథపాలెం మండలం బావోజీ తండా వద్ద రేగులకుంట చెరువులో నీరు చేరుతుండగా గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశాక ఆయన మాట్లాడారు. మండలంలోని 33 చెరువుల్లో కృష్ణా జలాలు నిండుతుండడంతో సాగుకు ఇబ్బందులు ఉండవని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆత్మ, పీఏసీఎస్ చైర్మన్లు చిన్న వెంకటేశ్వర్లు, తాత రఘురాం, నాయకులు వాంకుడోత్ దీపక్ నాయక్, భద్రునాయక్, రెంటాల ప్రసాద్, పూర్ణ, మోతీలాల్, బండి వెంకన్న, సుధాకర్ పాల్గొన్నారు.

సరిపడా నిధులు విడుదల చేయాలి

ఖమ్మంఅర్బన్: సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని సవరిస్తూ మంత్రివర్గం ఆమోదించిన నేపథ్యాన సరిపడా నిధులు విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. ఖమ్మంలో గురువారం జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీతారామ ప్రాజెక్టు వ్యయం సవరించిన అంచనాల ప్రకారం రూ.19,325 కోట్లకు చేరగా, సరిపడా బడ్జెట్ కేటాయించి నిధులు ఎప్పటికప్పుడు విడుదల చేయాలన్నారు. ఎస్కే.మీరా, గోవిందరావు, వెంకయ్య, వెంకట్రావు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

పేద విద్యార్థినికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న వెంకటరమణ

ఖమ్మంక్రైం: తిరుమలాయపాలెం మండలంలోని పాతర్లపాడుకు చెందిన విద్యార్థిని ఊదర మహేశ్వరికి పై చదువుల నిమిత్తం ఖమ్మం నగరంలోని శ్రీనివాస్‌నగర్‌కు చెందిన దానాల వెంకటరమణ రూ.10 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ మేరకు గురువారం త్రీటౌన్ సీఐ మోహన్‌బాబు చేతుల మీదుగా నగదును అందజేశారు.

గో గ్రాసానికి..

ఖమ్మంఅర్బన్: నగరంలోని గొల్లగూడెంలో ఉన్న ఓం శ్రీ కృష్ణ గోశాల వెల్ఫేర్ సొసైటీ పశుగ్రాసం నిమిత్తం గురువారం అట్లూరి మధు, క్రిష్ణవేణిల కుమారుడు మణికంఠ ఋషివర్ధన్ రూ.12,116 ఆర్థికసాయం అందజేసినట్లు బాధ్యులు కేసా హనుమంతురావు తెలిపారు. గో రక్షణకు ప్రజల భాగస్వామ్యం మరింత పెరగాలని కోరారు.

పేదల స్థలాలు లాక్కుంటున్న ప్రభుత్వం..

రఘునాథపాలెం: పేదలకు మంజూరైన ఇళ్ల స్థలాలను రాష్ట్ర ప్రభుత్వం లాక్కొనే ప్రయత్నాలు చేస్తోందని సీపీఎం రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్.నవీన్‌రెడ్డి విమర్శించారు. మండల పరిధిలోని సర్వే నం.218లో ఉన్న స్థలాల వద్ద గురువారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 2009లో స్థలాలు మంజూరుకాగా 2018లో పట్టాలు మంజూరు చేసి స్థలాలు చూపించి ఇప్పుడు ఇంటిగ్రేటెడ్ స్కూల్ పేరుతో స్థలాలను వెనక్కి తీసుకోవడం అన్యాయమన్నారు.

మసీదు స్థలంలో షాదీఖానా నిర్మించండి

ఖమ్మం మామిళ్లగూడెం: నగరంలోని 14వ డివిజన్ పరిధిలోని గొల్లగూడెం బొడ్రాయిసెంటర్ పాత మసీదు స్థలంలో షాదీఖానా, లేదా ఉర్దూ మదర్సా, లేదా కమ్యూనిటీహాల్ నిర్మించాలని గ్రామానికి చెందిన మహమ్మద్ మహబూబ్ అలీ కోరారు. ఈ మేరకు గురువారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తాం..

ఖమ్మంఅర్బన్: బనకచర్ల ప్రాజెక్టు కేంద్రంగా బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. ఖమ్మంలోని ఆ పార్టీ కార్యాలయంలో నాయకులు మందడపు సుధాకర్, కేతినేని హరీష్‌చంద్ర గురువారం మాట్లాడారు. బనకచర్ల ద్వారా వృథా నీటి వినియోగానికి అవకాశముండగా, బీఆర్ఎస్ నాయకులు కుట్ర రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు. కాగా, స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని వారు వెల్లడించారు. నాయకులు చింతనిప్పు నాగేశ్వరరావు, కోలికొండ మురళి, నాగండ్ల మురళి, దామ శ్రీను, బోయిన వెంకన్న, రమేష్, శివ పాల్గొన్నారు.

మంత్రి సీతక్క హామీ హర్షనీయం



మాట్లాడుతున్న కర్ణకుమార్

ఖమ్మం మామిళ్లగూడెం: గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తొలగించిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి ఉద్యోగంలో తీసుకుంటామని మంత్రి సీతక్క హామీ ఇవ్వడం హర్షనీయమని బీకేఎంయూ జిల్లా కార్యదర్శి సిద్దినేని కర్ణకుమార్ అన్నారు. గురువారం ఖమ్మంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఫీల్డ్ అసిస్టెంట్లుకు వ్యక్తిగత గ్రూప్ ఇన్సూరెన్స్ ద్వారా ఇన్సూరెన్స్ సౌకర్యం కనిపిస్తామనడంపై ఈ మేరకు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు తాటి వెంకటేశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి దండు ఆదినారాయణ, పిట్టల రాంబాబు, మేళ్లచెరువు వీరబాబు, సహాయ కార్యదర్శి కంపసాటి వెంకన్న, సీతారాములు, గోగుల ఆది, చీనా, అయోధ్య, నాగరాజు ఉన్నారు.

రేపు రౌండ్‌టేబుల్ సమావేశం

ఖమ్మం మామిళ్లగూడెం: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుపై కేంద్ర ప్రభుత్వం వైఖరిపై శనివారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో టీజేఎస్ ఆధ్వర్యంలో బీసీ సంఘాలు, పౌర ప్రజా సంఘాలతో నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని టీజేఎస్ జిల్లా నాయకులు జంగిపల్లి రవి ఒక ప్రకటనలో కోరారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి..



తరగతి గదిలో అధికారులు

నేలకొండపల్లి: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ కాలనీలో మరమ్మతులు పూర్తి చేసుకున్న ప్రభుత్వ పాఠశాలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తుందన్నారు. ఎంఈఓ బి.చలపతిరావు, పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్, హెచ్ఎం రమేష్, తొర్తి సురేష్, చీనా, వీరబాబు, సుబ్బారావు, శ్రీనివాస్ ఉన్నారు.

బాల కార్మికులుగా మిగిలిపోవద్దు..

ఖమ్మంమయూరిసెంటర్: ఆడుతూ పాడుతూ చదువుకోవాల్సిన వయసులో అనేక మంది చిన్నారులు వివిధ కారణాలతో బాల కార్మికులుగా మగ్గిపోతున్నారని, అలా ఏ ఒక్క చిన్నారి బాల కార్మికులుగా ఉండకూడదని ఆపరేషన్ ముస్కాన్ టీం ఇన్‌చార్జ్ ఎస్సై రామారావు అన్నారు. గురువారం యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ (ఎయిడ్) సంస్థ ఆధ్వర్యంలో వైఎస్సార్‌నగర్ కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఎయిడ్ సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ కె.శ్రీనివాస్, కానిస్టేబుళ్లు కృష్ణమోహన్, సుభద్ర, రాకేష్ గాంధీ, ఏహెచ్‌టీయూ ఉదయ్ భాస్కర్, సోషల్ వర్కర్ హరిప్రసాద్, పారాలీగల్ వలంటీర్లు మాధవిలత, హెచ్ఎంలు,విద్యార్థులు పాల్గొన్నారు.

నిరాహార దీక్షను జయప్రదం చేయండి

ఖమ్మం మామిళ్లగూడెం: బీసీ బిల్లు సాధనకు ఈనెల 4, 5, 6, 7 తేదీల్లో తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే 72 గంటల నిరాహారదీక్షను జయప్రదం చేయాలని యునైటెడ్ పూలే ఫ్రంట్ రాష్ట్ర కో ఆర్డినేటర్ గుంటి మంజులారాణి అన్నారు. దీక్షకు సంబంధించిన పోస్టర్లను గురువారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించారు. ఎం.భారతి, గట్టు కరుణ, యూత్ ప్రెసిడెంట్ నాగేందర్, ఉదయ్‌కిరణ్, వికాస్ ఉన్నారు.